# కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీయాలి

- ఆరు గ్యారెంటీలపై బాండు పేపర్ రాసిచ్చి.. ఒక్క హామీ నెరవేర్చ లేదు
- దేవుడి ఫొటోలతో ఓట్లు అడుగుతున్న బండి సంజయ్ అభివృద్ధి ఎలా చేస్తాడు?
- కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనలోనే ప్రజలు సుభిక్షంగా బతికారు
- కరీంనగర్ పార్లమెంటులో వికాసం కోసం వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి
- హుస్నాబాద్ రోడ్‌షోలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు


హుస్నాబాద్ రోడ్‌షోకు హాజరైన అశేష ప్రజానీకం, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న హరీశ్‌రావు, చిత్రంలో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

హుస్నాబాద్, మే 10: ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ నాయకులు ఏ ఒక్కటీ అమలు చేయకుండా మళ్లీ ఓట్ల కోసం వస్తున్నారని, వారిని అడుగడుగునా ప్రజలు నిలదీయాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. దేవుళ్లపై ఒట్లు పెట్టి బాండు పేపర్లు రాసి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన రోడ్‌షోలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌లతో కలిసి మాట్లాడారు. పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి సన్నిధిలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, హుస్నాబాద్‌కు మెడికల్ కాలేజీ తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ వాటి ఊసే ఎత్తకపోవడం విడ్డూరంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ చెప్పిన కల్యాణలక్ష్మి డబ్బులు, తులం బంగారం, మహిళలకు రూ.2,500 డబ్బులు, రూ.4వేల పింఛన్ ఏదని ప్రశ్నించారు. వీటన్నింటిపై ఓటు అడిగేందుకు వచ్చిన మంత్రిని, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలను కోరారు. రైతులు పండించిన ధాన్యానికి బోనస్ అనేది బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ మోసాన్ని గమనించిన ప్రజలకు ఆ పార్టీ మీటింగులకు కూడా వెళ్లడం లేదని, ఇటీవల జరిగిన రాహుల్‌గాంధీ రోడ్‌షోలు జనంలేక వెలవెల బోయాయని తెలిపారు. బీజేపీ కార్పొరేట్లకు కొమ్ముకాసి కర్షకులకు వెన్నుపోటు పొడిచిందన్నారు. గడిచిన ఐదేండ్లలో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ పైసా కూడా తేలేదన్నారు. దేవుడి ఫొటోలు ఇచ్చి ఓట్లు అడుగుతున్న బండి సంజయ్ అభివృద్ధి చేయలేడన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం వికాసం కోసం బోయినపల్లి వినోదన్నను గెలిపించుకోవాలన్నారు. వినోదన్న గెలుపుతోనే హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని, 13వ తేదీన జరుగనున్న పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి వినోదన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ...ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మంజూరు చేయిస్తానని హామీనిచ్చారు. దీంతో నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడ మీదుగా రైల్వేలైన్ మంజూరు చేయించగా పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. వేములవాడకు వచ్చిన ప్రధాని మోదీ ఆలయం అభివృద్ధి గురించి గానీ, కరీంనగర్ అభివృద్ధి గురించి గానీ మాట్లాడకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, ఎండీ అన్వర్, గోవిందు రవి, వెంకట్, తిరుపతిరెడ్డి, పుష్ప, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.


హుస్నాబాద్‌లో రోడ్‌షో అనంతరం హోటల్‌లో చాయ్ తాగుతూ ఎన్నికలపై చర్చిస్తున్న హరీశ్‌రావు, వినోద్‌కుమార్, సతీశ్‌కుమార్, రవీందర్‌రావు

## బసవేశ్వరుడు అందరివాడు

సిద్దిపేట అర్బన్, మే 10: బసవేశ్వరుడు అందరివాడని.. కుల రహిత సమాజం కోసం కృషి చేసి మహనీయుడు బసవేశ్వరుడు అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులోని బసవేశ్వరుడి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం బసవేశ్వరుడి జయంతిని అధికారికంగా నిర్వహించారని.. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ మీద బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. సిద్దిపేటలో బసవేశ్వర భవన్ ఏర్పాటుకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీర శైవ లింగాయత్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న హరీశ్‌రావు

**కలెక్టరేట్‌లో.....**

సిద్దిపేట కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతిని నిర్వహించారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజ హాజరై బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఘనంగా బసవేశ్వర జయంతి**

గజ్వేల్, మే 10: బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని గజ్వేల్‌లోని ఆయన విగ్రహానికి వీరశివ లింగాయత్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. వీరశివ లింగాయత్‌లు పాల్గొన్నారు.

**పసుపు బియ్యంతో బసవేశ్వరుడి చిత్రం**

గజ్వేల్, మే 10: బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రాన్ని రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామరాజు పసుపు బియ్యంతో రూపొందించాడు. వినూత్న ఆలోచనతో రూపొందించి ఈ చిత్రం ఆకట్టుకున్నది.


గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

## బీఆర్ఎస్‌లో చేరికల జోష్

ములుగు, మే 10: మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ములుగులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శులు అంజన్‌గౌడ్, అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో కొక్కొండ, సింగన్నగూడ గ్రామాలకు చెందిన సుమారు 40 మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ప్రతాప్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పోరాడే బీఆర్ఎస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని ఆశీర్వదించి గెలిపిస్తే కష్టసుఖాల్లో మీఅందరికీ అండగా ఉంటాడన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.


ముదిరాజ్‌లను ఉద్దేశించి మాట్లాడుతున్న కొట్టాల యాదగిరి

## కేసీఆర్‌కు అండగా ఉంటాం

గజ్వేల్, మే 10: ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా ఉంటామని, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ నిలబెట్టిన అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్లలో కేసీఆర్ ముదిరాజ్‌ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువులు, కుంటలకు మరమ్మత్తులు చేయించి వాటిలో చేపపిల్లలను వేసి వాటిపై ముదిరాజ్‌లకే సర్వహక్కులు కల్పించారన్నారు. చేపలు విక్రయించేందుకు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారని గుర్తుచేశారు. కోకాపేటలో కులసంఘ భవనాన్ని నిర్మించుకునేందుకు విలువైన స్థలాన్ని కేటాయించిన కేసీఆర్‌కు కృతజ్ఞతగా ఉండాలన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ నర్సింహులు, నాయకులు చంద్రం, ఆంజనేయులు, భాస్కర్, రమేశ్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌కే గిరిజనుల మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న రాజునాయక్

హుస్నాబాద్, మే 10: కరీంనగర్ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు గిరిజనుల సంపూర్ణ మద్దతు ఉంటుందని లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజునాయక్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గిరిజన సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా మారాయని, గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ దక్కిందని గుర్తుచేశారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గిరిజన సంఘాల నాయకులు సత్యంనాయక్, కృష్ణనాయక్, మోతీలాల్‌నాయక్, బీరన్ననాయక్, తిరుపతినాయక్, జవహర్‌లాల్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, లింగానాయక్, భీమానాయక్ పాల్గొన్నారు.


కొమురవెల్లి మల్లన్న ఆలయంలో బసవేశ్వర జయంతి నిర్వహిస్తున్న ఆలయవర్గాలు

## ఘనంగా బసవ జయంతి

చేర్యాల, మే 10: 12వ శతాబ్దంలోనే సామాజిక అసమానతలు తొలిగించేందుకు పూనుకున్న సాంఘిక విప్లవకారుడు, మహా మానవతావాది విశ్వగురువు మహాత్మాబసవేశ్వరుడని మల్లన్న ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్ అన్నారు.కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో బసవ జయంతిని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా బసవేశ్వర విగ్రహం వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.చేర్యాల పట్టణంలోని సాయిబాబ ఆలయ ఆవరణలో వీర శైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బసవ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సూరం సాయితేజస్వీ, సింధూజను సన్మానించారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ స్థానాచార్యుడు మల్లయ్య, ఏఈవో గంగా శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది, వీర శైవ లింగాయత్ గౌరవ అధ్యక్షుడు మఠం భవానయ్య, మండల అధ్యక్షుడు బిజ్జ రాము, కార్యదర్శి కంది ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఉమాపతి, మల్లేశం, సోమయ్య, వినోద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి


బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు


హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న అహ్మదీపూర్ గ్రామస్తులు

సిద్దిపేట, మే 10: బీజేపీ,కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని తన నివాసంలో చిన్నకోడూరు మండలం ఆనంత్‌సాగర్, చర్లఅంకిరెడ్డిపల్లి చెందిన బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండులు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ మాట్లాడుతూ సిద్దిపేటను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతనే కరువు, కష్టాలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రచారం బాగా చేయాలి**

నంగునూరు, మే 10: హుస్నాబాద్‌లో జరిగే ప్రచార కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో మండలంలోని బద్దిపడగలో శుక్రవారం మెయిన్ రోడ్డుపై ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగి కొద్దిసేపు మాట్లాడారు. ఈ మేరకు ప్రచారం బాగా చేయాలని.. వెంకట్రామిరెడ్డికి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల జ్యోత్స్న నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు స్వామి, వెంకన్న, చంద్రమౌళి పాల్గొన్నారు.

**హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేత**

గజ్వేల్, మే 10: మండలంలోని అహ్మదీపూర్‌లో నిర్వహించే పెద్దమ్మ, బీరప్ప జాతరకు రావాల్సిందిగా శుక్రవారం సిద్దిపేటలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈనెల 17నుంచి 19వరకు పెద్దమ్మ, 21నుంచి 24 వరకు బీరప్ప పండుగ ఉత్సవాలు జరుగుతాయని, కల్యాణోత్సవాలకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, నిజాం, అహ్మద్ పాల్గొన్నారు.

**అనుగ్రహం ఉంటే విజయం తథ్యం**


గోమాతను పూజిస్తున్న హరీశ్‌రావు

సిద్దిపేట, మే 10: హనుమంతుడి నామస్మరణతో సర్వపాపాలు తొలిగిపోతాయని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ స్వాములతో కలిసి దీక్షా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడి అనుగ్రహం ఉంటే విజయం ఉంటుందని, స్వామి ఆశీస్సులతో అందరికీ శుభం కలగాలన్నారు. ప్రసన్నాంజనేయస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా 200 మంది హనుమాన్ మాలధారణ స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## దేవులపల్లి రమేశ్‌కు ఎఫ్-టామ్ ప్రశంసలు

నంగునూరు, మే 10: ఎంజేపీ గురుకుల పాఠసాల అతిథి ఉపాధ్యాయుడు, మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్‌కు ఎఫ్-టామ్ ఫౌండేషన్ వారు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర, ఏకే తెలుగు మీడియా ఆధ్వర్యంలో ముంబయిలో ఇటీవల నిర్వహించిన తెలుగు సాహితీ సదస్సు, కవి సమ్మేళనంలో కవితాగానం చేసినందుకు ఎఫ్-టామ్ వారు అభినందిస్తూ ప్రశాంస పత్రాన్ని పంపించినట్లు రచయిత దేవులపల్లి రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యం, తెలుగు భాష గొప్పతనం కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.

**ఉన్నత విద్యావంతులుగా ఎదగాలి**

గజ్వేల్, మే 10: విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని జిల్లా ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితం నడిచే దారిలాంటిదని, దారిలో ఎదురయ్యే అనేక అడ్డంకులను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


# ప్రచార హోరు. గులాబీ జోరు

**ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**

బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ గెలుపుకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

*– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మే 10*




కొండపాక(కుకునూరుపల్లి): కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో ప్రచారం చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు



మిరుదొడ్డి: మిరుదొడ్డిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


చేర్యాల: నాగపురిలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం


సిద్దిపేటరూరల్ : రాఘవాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



గజ్వేల్: ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ కొడిగుడ్డుతో ప్రచారం, పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు



దుబ్బాక టౌన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు శ్రీరామ్



మద్దూరు(ధూళిమిట్ట): మర్మాములలో వైస్ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం



అక్కన్నపేట: అక్కన్నపేటలో బైక్‌ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబరాజు



ములుగు: ములుగులో ప్రచారం చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి


రాయపోల్: రాయపోల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొండపాక(కుకునూరుపల్లి): కొండపాక మండలంలోని విశ్వనాథ్‌పల్లిలో..


సిద్దిపేట టౌన్: ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నేత సత్యానందం


కొమురవెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు